

చిత్తూరు డిఈఓగా శేఖర్..?

చిత్తూరు అర్బన్ : చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారి (డిఇఓ) గా శేఖర్ నియమితులు కానున్నారు. రెండు మూడు రోజుల్లోనే ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు రాష్ట్ర విద్యాశాఖ నుంచి జారీ కానున్నాయి. ప్రస్తుతం తిరుపతి డిఈఓగా పనిచేస్తున్న శేఖర్ గతంలో చిత్తూరు జిల్లాకు రెగ్యులర్, తిరుపతి జిల్లా ఇన్చార్జి డీఈవోగా వ్యవహరించిన విషయం విదితమే. జిల్లాలోని అన్ని జిల్లాలకు రెగ్యులర్ డిఈఓల నియామకం చేపట్టాలని ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుంది. దీంతో రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో గతంలో అసిస్టెంట్ డైరెక్టర్ హోదాల్లోనూ, ఇతర కేడర్లో పనిచేస్తూ ప్రస్తుతం ఇంచార్జ్ డిఈవోగా కొనసాగుతున్న వారు ఇకపై తిరిగి తాము గతంలో నిర్వహించిన శాఖలకే పరిమితం కానున్నారు.

దోమొచ్చే.. జ్వరమొచ్చే..!



- విస్తరిస్తున్న సీజనల్ వ్యాధులు
- ఇప్పటివరకు 119 డెంగ్యూ కేసులు
- గంగవరంలో విషజ్వరంతో మహిళ మృతి
- అప్రమత్తతోనే నియంత్రణ



తిరుపతి డిఎంహెచ్ఓ కార్యాలయ ఆవరణలోనే దోమలకు నియలంగా అపరిశుభ్ర వాతావరణం

ప్రజాశక్తి - తిరుపతి

వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో సీజనల్ వ్యాధుల బెడద అధికమయ్యింది. అన్ని ప్రాంతాల్లో వ్యాధులు విజంభించడంతో రోగాల బారిన పడుతున్న బాధితుల సంఖ్య పెరుగుతోంది. ప్రస్తుతం వైరల్ జ్వరం, దగ్గు, జలుబు, ఒంటినొప్పుల బెడదతో ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నారు. ఈ క్రమంలో చికిత్స కోసం వస్తున్న రోగుల తాకిడి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో రోజురోజుకీ పెరుగుతోంది. అయితే ఇప్పటివరకు 119 డెంగీ , 3 మలేరియా ,2 చికున్‌గున్యా కేసులు మాత్రమే నమోదైనట్లు జిల్లా మలేరియా అధికారి రూప్ కుమార్ 'ప్రజాశక్తి'కి తెలిపారు. జ్వరాలు పూర్తి స్థాయిలో నియంత్రణలోనే వున్నాయని, అప్రమత్తతో రోగులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అయితే తాజాగా గంగవరం లో విషజ్వరంతో ఒకరు మతి చెందడం గమనార్హం.

తిరుపతి నగరంలోని ప్రధాన ఆసుపత్రుల్లో రోగుల తాకిడి పెరుగుతోంది. రెడ్డిరెడ్డి కాలనీలో లోని ఓ ప్రముఖ జనరల్ ఫిజిషియన్ వద్దే రోజుకి 75 నుంచి 90 మధ్య వైరల్ ఫీవర్ తో వస్తుండటం గమనార్హం. వాతావరణంలో ఒక్కసారిగా వచ్చిన మార్పు కారణంగానే ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లే వారిలో ఎక్కువగా వైరల్ ఫివర్ లక్షణాలతో ఉన్న వారే అధికంగా వుండటం గమనార్హం.

తీసుకోవాల్సిన జాగ్రత్తలివే..!

- దోమలు కుట్టకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలి.
- వేపనూనె, యూకలిప్టస్ ఆయిల్ మొదలైన ప్రకతిసిద్ధమైన పిచికారీలను వినియోగించాలి.
- సాధ్యమైనంత వరకు దోమతెరలను వినియోగించడం ఉత్తమం. ఇలా చేస్తే డెంగీ, మలేరియా వంటి జ్వరాల బారిన పడకుండా ఉండవచ్చు.
- వర్షానికి తడవకుండా చూసుకోవాలి.
- వెచ్చని దుస్తులు ధరించాలి.చల్లటి పదార్థాలు, పానీయాలు తీసుకోకూడదు.
- బయటి ఆహారానికి దూరంగా ఉండాలి. వీటివల్ల ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం ఉంటుంది.
- కాచి చల్లార్చిన శుద్ధమైన నీటినే తాగాలి.
- తాజాగా వండిన ఆహారాన్ని తీసుకోవాలి. మాటిమాటికి ఆహార పదార్థాలను వేడి చేయకూడదు.
- రోజూ కనీసం ఎనిమిది గంటలు నిద్రపోవాలి.
- చిన్నపాటి ఆరోగ్య సమస్య వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి.
-సూర్యరశ్మిలో రోజూ కొంత సమయం గడపాలి. దీనివల్ల ప్రకతిసిద్ధంగా డి-విటమిన్ లభిస్తుంది.అవసరమైతే ఐరన్, జింక్ కోసం మల్టీవిటమిన్ మాత్రలు తీసుకోవాలి. దీనివల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.వ్యాయామం, యోగా, ప్రాణాయామం నిత్య జీవితంలో భాగం చేసుకోవాలి.

రెవెన్యూ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

'జగనన్నకు చెబుదాం'లో జేసీ శ్రీనివాసులు

ప్రజాశక్తి - యాదమరి

ప్రజా వినతుల పరిష్కారంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జేసీ పి.శ్రీనివాసులు ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో 'జగనన్నకు చెబుదాం' స్పందన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన అర్జీలను సకాలంలో పరిష్కరించి దరఖాస్తుదారునికి సంతృప్తికరమైన సేవలు అందించాలని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాసేవ చేయడాన్ని అదృష్టంగా భావించాలని, అర్జీలకు 15 రోజుల్లోపు చట్టపరిధిని అనుసరించి పరిష్కరించాలన్నారు. పకడ్బందీగా రీసర్వే చేపట్టాలని, గ్రామంలో దండోరా వేయించి మ్యూటేషన్‌ల అర్జీలను స్వీకరించాలని, అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములను అనధికారికంగా వినియోగిస్తున్న వారి వివరాలను సేకరించి నివేదికను జిల్లా కేంద్రానికి పంపాలన్నారు. అసైన్మెంట్ కమిటీ ద్వారా పరిశీలించి అర్హులకు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పట్టాలు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిసిఇఓ ప్రభాకర్‌రెడ్డి, ఆర్‌డిఒ



రేణుక, డిఆర్‌డిఎ పీడీ తులసి, ద్వామా పీడీ గంగాభవాని, డిఎల్‌డిఒ రవికుమార్, మండల తహశీల్దార్ హనుమంతునాయక్, ఎంపిడిఒ శివరాజ్, ఎంపిపి సురేష్‌బాబు, ఇఒపిఆర్‌డి హరిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు నిరాశే మిగిలింది : సిపిఎం

'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలోనూ ప్రజలకు నిరాశే మిగిలిందని, యాదమరి రెవెన్యూ అధికారుల తీరుమారాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు విమర్శించారు. జేసీ శ్రీనివాసులు హాజరై సమస్యలు పరిష్కరిస్తారని రైతులు, మండల ప్రజలు ఎన్నో ఆశలతో వచ్చారన్నారు. వచ్చిన వినతుల్లో అత్యధికశాతం రెవెన్యూ సమస్యేలేనని తెలిపారు. చిత్తశుద్ధితో 15 రోజుల్లో రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

తిరుమలలో హోటల్ ధరలను నియంత్రించండి

'డయల్ యువర్ ఈవో'లో భక్తుల ఫిర్యాదు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల కొండపై హోటళ్లలో అధిక ధరలను నియంత్రించాలని, అలిపిరి తనిఖీ కేంద్రంలో లోపాలున్నాయని, కొంతమంది తిరుమలలో ధూమపానం చేస్తూ కనబడ్డారని, టిటిడి ఉద్యోగాల భర్తీ ఎప్పుడు చేపడతారని 'డయల్ యువర్ ఈవో'లో ప్రశ్నల పరంపర భక్తుల నుంచి కొనసాగింది. శుక్రవారం ఉదయం జరిగిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో 26 ఫిర్యాదులు ఈవోతో నేరుగా తమ సూచనలు, సమస్యలు విన్నవించుకున్నారు. అనంతరం ఈవో ఎవి ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ తిరుమల ఆలయ పవిత్రతను, విశిష్టతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ టిటిడికి సహకరించాలన్నారు. 2050 వరకూ శ్రీవారి ఆర్జిత సేవల అడ్వాన్స్ బుకింగ్ పూర్తయ్యాయని, శ్రీవారి అనుగ్రహంతో లక్కీడిప్‌లో పొందవచ్చని తెలిపారు. వేలంలో అధిక ధరలకు కోట్ చేసి హోటళ్లు పొందుతున్నారని, ఎక్కువ ధరలకు ఆహారం విక్రయిస్తున్నారని, వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అన్నమయ్య భవన్, నారాయణగిరి ఏపీ టూరిజంకు తక్కువ అద్దెతో కేటాయించాం. ఇక్కడ తక్కువ ధరలకు ఆహార పదార్థాలు భక్తులకు అందిస్తారు. వీటిని పరిశీలించి ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి ఏర్పాట్లు చేస్తాం. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు వీరబ్రహ్మం, సదాభార్గవి పాల్గొన్నారు.



టీటీడీలో విపత్తుల నిర్వహణపై ఈవో సమీక్ష

టీటీడీలో విపత్తుల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై ఈవో ఎవి.ధర్మారెడ్డి శుక్రవారం తిరుమల అన్నమయ్య భవనంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.నాగరాజు, యూనిసెఫ్ కన్సల్టెంట్ అమల్ కష్ణ రూపొందించిన డాక్యుమెంటును పరిశీలించారు. అనంతరం వారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డాక్యుమెంట్ లోని అంశాలను తెలియజేశారు. అనంతరం ఈవో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే ఉత్సవాల నేపథ్యంలో భారీగా వచ్చే యాత్రికుల సంఖ్యను దష్టిలో ఉంచుకొని క్రమబద్ధీకరణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ మేనేజ్మెంట్, అగ్ని ప్రమాదాలు, వరదలు ఇతర విపత్తులను ఎదుర్కొనేందుకు ఎప్పటికప్పుడు సంబంధిత నిపుణుల సహకారం తీసుకోవాలన్నారు. జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, సీఈ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి పాల్గొన్నారు.

రోడ్డు కోసం రోడ్డెక్కిన యువత

ప్రజాశక్తి - నాగలాపురం

'జగనన్న వస్తాడు మా బతుకులు మారిపోతాయి' అంటూ ఓట్లేసిన ప్రజల కలలు కల్లలుగానే మిగిలిపోయాయన్నది వారి ఆవేదన. ఇందుకు నిదర్శనం నాగలాపురం మండలం లోని రోడ్లే. నాగలాపురం మండలం నుంచి వరదయ్యపాలెం మండలం చిన్నపాండూరు వరకు, సత్యవేడు మండలం పివిపురం వరకు రోడ్డు మరమ్మత్తుకుగాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే డబుల్ రోడ్డు శాంక్షన్ చేస్తూ శిలా పథకాలు నాటి పూజ చేశారు తప్ప కనీసం నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఏర్పడ్డ గుంతలకు గంపమట్టిని కూడా నింప లేదంటూ మండలంలోని బీర కుప్పం యువత, విద్యార్థులు, గ్రామస్తులు శుక్రవారం రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమం చేపట్టారు. 20 కిలోమీటర్ల మేర రోడ్డంతా గుంతలు పడి దుస్థితికి చేరడంతో సుమారు వేలాదిమంది నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రాణాపాయ పరిస్థితుల్లో ఆ రోడ్లపైనే ప్రయాణించాలి తప్ప తమకు వేరే దిక్కు లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన అలాంటి ఉచిత పథకాల తమకు వద్దంటూ కనీసం తాము కళాశాలకు వెళ్లి వచ్చే రోడ్లను బాగు చేస్తే చాలు అని కనీసం ఈ రోడ్డు పరిస్థితి ఇలా ఉన్నా గాని స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గాని అధికారులు గానీ ఎప్పుడో ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చారు తప్ప ప్రజలు పడుతున్న ఇబ్బందిని పట్టించుకోవడంలేదని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతకీ ధర్నా విరమించుకోవడంతో నాగలాపురం ఎస్ ఐ ఓబయ్య సంఘటనా స్థలానికి చేరుకొని స్థానిక ప్రజలతో చర్చించి సంబంధిత అధికారులతో మాట్లాడి మూడు నెలల్లో రోడ్డు మరమ్మతులు చేయిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.




రోడ్డు కావాలంటూ యువకులు, విద్యార్థుల నిరసన

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో తీసుకొచ్చిన అనేక మార్పుల ఫలితంగా నేడు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు పెరిగాయి. విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు వచ్చాయి. పాఠశాల భవనాల రూపురేఖలు నాడు-నేడుతో మారిపోయాయి. ప్రభుత్వ బడుల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరిగింది. పేద, మధ్య తరగతి తమ పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్చేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. ఏటా ప్రభుత్వ బడుల్లో చేరే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని జిల్లా విద్యాశాఖాధికారి విజయేంద్రరావు ప్రభుత్వ విద్యాశాఖ బలోపేతంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఏడాది అమ్మఒడి ఒక్క చిత్తూరు జిల్లాలో 3,32,950 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 499.42 కోట్లు జమ చేయడం జరిగిందని, జిల్లాలో 4,803 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 3,36,422 మంది విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసిస్తున్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు బాలురు 11,086, బాలికలు 21,390 మంది రాయనున్నారు. డిజిటెల్ విద్య కోసం ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు 44,930 మందికి ల్యాపట్యాప్‌లు పంపిణీ చేశాం. జాతీయ విద్యా విధానం కింద ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 250 కిలోమీటర్ల పరిధిలో ఉన్న 3,4,5 తరగతులు 576 విలీనం చేశాం. 2,461 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న చిత్తూరు జిల్లాలోని విద్యార్థినీ, విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వారానికి ఐదు గుడ్లు, మూడు చిక్కీలు అందించడం జరుగుతోంది.



నాడు-నేడుతో కార్పొరేట్ హంగులు

ఉమ్మడి జిల్లాలో మొదటి విడత మన బడి - నాడు నేడు కింద 1533 పాఠశాలల్లో సుమారు రూ.354 కోట్ల అంచనాతో పనులు చేపట్టి రూ.320 కోట్లు ఖర్చు చేశాం. రెండవ విడతలో చిత్తూరు జిల్లాలోని 1180 పాఠశాలలు, 30 కళాశాలల్లో రూ.424 కోట్ల అంచనాతో పనుల చేపట్టి రూ.165కోట్లు ఖర్చు చేశాం. తిరుపతి జిల్లాలో 615 పాఠశాలలు, 16 జూనియర్ కళాశాలల్లో సుమారు రూ.208 కోట్ల అంచనాలతో పనులు చేపట్టి రూ.44 కోట్లు ఖర్చు చేశామని, అన్నమయ్య జిల్లాలో 472 పాఠశాలలు, 6 జూనియర్ కళాశాలల్లో సుమారు 157 కోట్ల అంచనాతో పనులు చేపట్టి రూ.31 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. జగనన్న విద్యా కానుక: చిత్తూరు జిల్లాలోని 1,69,087 విద్యార్థులకు రూ.33.20 కోట్లు, తిరుపతి జిల్లాలోని 99977 విద్యార్థులకు రూ.20 కోట్లతో, అన్నమయ్య జిల్లాలోని 78,684 మంది విద్యార్థులకు రూ.15.45 కోట్లతో జగనన్న విద్యా కానుక పంపిణీ చేశాం.

డిపిఆర్‌ఒగా ఈశ్వరమ్మ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో



తిరుపతి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో సహాయ పౌర సంబంధాల అధికారిగా పని చేస్తున్న ఈశ్వరమ్మకు డివిజనల్ పౌర సంబంధాల అధికారిగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ తిరుపతి కార్యాలయంలో ఖాళీగా ఉన్న స్థానం నందు కమిషనర్ సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ వారు పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం సాయంత్రం తిరుపతి డివిజనల్ పౌర సంబంధాల అధికారిగా ఈశ్వరమ్మ బాధ్యతలు చేపట్టారు.

ప్రభుత్వ దుర్మార్గంపై కరపత్రాల ప్రచారం

చిత్తూరుఅర్బన్: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుపై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని నిరశిస్తూ తెలుగుదేశం నాయకులు కాజూరు బాలాజి 18వ డివిజన్‌లో కరపత్రాల ద్వారా ప్రభుత్వ దుర్మార్గం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో 18 డివిజన్ ఇన్‌చార్జి నందగోపాల్ పాల్గొన్నారు.

ఆర్ఒబి, ఆర్‌యుబిల ప్రతిపాదనలు సిద్ధం చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్ కేంద్ర ప్రభుత్వం గతి శక్తి పథకం ద్వారా రైల్వే లెవల్ క్రాసింగ్ లను తొలగించి వాటి స్థానంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి, రైల్వే అండర్ బ్రిడ్జి ల నిర్మాణం చేపట్టనున్నదని అందుకు సంబంధించి ఎన్ ఓ సీ లు ఇచ్చేందుకు ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలనికలెక్టర్ ఎస్. షన్మోహన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు మందిరంలో రైల్వే అధికారులు, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, జాతీయ రహదారులు, మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతిపాదించిన మేరకు 21 రైల్వే లెవెల్ క్రాసింగ్ లను తొలగించి వాటి స్థానంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి లేదా రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టుటకు సంబంధిత శాఖలు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. పూతలపట్టు మండలం నుంచి చిత్తూరు, చిత్తూరు రూరల్, గుడిపాల, పులిచర్ల మండలాలలో ఉన్న రైల్వే గేట్ ల గురించి చర్చించి, ఈ లెవెల్ క్రాసింగ్ లు ఏ శాఖ పరిధిలో ఉన్నవి గుర్తించి ఎన్ ఓ సి లకు సంబంధించి ప్రతిపాదనలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ డివిజన్ రైల్వే శాఖ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబు, ఎస్ ఈ రోడ్లు భవనాల శాఖ ఉమామహేశ్వర్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఎస్ ఈ చంద్రశేఖర్ రెడ్డి, జాతీయ రహదారుల ఈఈ అబ్దుల్ సలాం, చిత్తూరు కార్పొరేషన్ కమిషనర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'కు ఏర్పాట్లు చేయండి : కలెక్టర్

చిత్తూరు అర్బన్ : గ్రామీణ ప్రాంతాలలోని 15 సంవత్సరాలు పైబడిన వారిలో క్రీడల పట్ల ఆసక్తితో పాటు వారి మానసిక వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందనీ, సచివాలయ పరిధిలో నిర్వహించే ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎస్. షన్మోహన్ జిల్లా స్పోర్ట్ ఆఫీసర్ ను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో నిర్వహించనున్న బ్యాడ్మింటన్, క్రికెట్, కోకో, కబడ్డీ, వాలీబాల్ క్రీడలకు సంబంధించి జిల్లాకు వచ్చిన క్రీడా సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలోని 612 సచివాలయాల పరిధిలో నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు, సచివాలయ పరిధిలో కార్యక్రమ నిర్వహణకు గ్రౌండ్ ను గుర్తించడం, క్రీడా సామగ్రి అందిన వెంటనే సంబంధిత సచివాలయాలకు పంపేందుకు ఏర్పాట్లు చేయాలని, సచివాలయ సిబ్బందితో పాటు, ఈ కార్యక్రమం నిర్వహణకు కేటాయించిన పిఈటి లు, ఇతర అధికారులు పాల్గొనేటట్లు చేపట్టాలని, ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి క్రీడాకారులు తమ సచివాలయ పరిధిలో నమోదు చేసుకునే ప్రక్రియకు చర్యలు చేపట్టాలని, మ్యాపింగ్ ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అధికారి బాలాజీ తో పాటు కోచ్ లు ప్రతాప్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

చిత్తూరు అర్బన్ : జిల్లాలో వున్నటువంటి కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలని చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారికి ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ బి.ప్రవీణ్ కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో కార్పొరేట్ పాఠశాలలైనటువంటి కేశవరెడ్డి స్కూల్ ,నారాయణ, శ్రీ చైతన్య స్కూల్స్, బందావన స్కూల్, కాంఫర్డ్ స్కూల్స్ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా టెక్నో , ఒలంపియాడ్ , ఐఐటి, జేఈఈ మెయిన్స్ , నీట్ , ఎంసెట్ తదితర కోచింగ్ పేరుతో విద్యార్థుల దగ్గర నుండి లక్ష నుండి మూడు లక్షల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని, పలుమార్లు విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. పాఠశాలలకు అనుబంధంగా హాస్టల్ అనుమతులు లేకపోయినా వేలాదిమంది విద్యార్థులతో హాస్టల్స్ ని నడుపుతున్నారు. ఫీజుల దోపిడీని అరికట్టి పెద్ద విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్.సురేష్ రోహిత్ పాల్గొన్నారు.

చిత్తూరులో అక్కినేని సందడి

కల్యాణ్ జ్యువెలర్స్ బ్రాంచి ప్రారంభం

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

ప్రముఖ ఆభరణాల బ్రాండ్‌లలో ఒకటైన కళ్యాణ్ జ్యువెలర్స్, చిత్తూరులోని ఎంఎస్ఆర్ సర్కిల్, పలమనేరు రోడ్ వద్ద తమ సరికొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. కళ్యాణ్ జువెల్లర్స్ బ్రాండ్ అంబాసిడర్ అక్కినేని నాగార్జున ఈ సరికొత్త షోరూమ్‌ను ప్రారంభించటానికి ప్రత్యేకంగా రావటం తో అభిమానులు పెద్ద సంఖ్యలో విచ్చేసారు. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కంపెనీ యొక్క తొమ్మిదో షోరూమ్. ఈ సందర్భంగా అక్కినేని నాగార్జున మాట్లాడుతూ "చిత్తూరులో జరుగుతున్న వేడుకల్లో భాగమైనందుకు ఆనందంగా ఉంది. కళ్యాణ్ జ్యువెలర్స్ నా హృదయంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. భారతదేశ ఆభరణాల పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన బ్రాండ్‌తో సుదీర్ఘకాల అనుబంధాన్ని కలిగి ఉండటం నాకు చాలా ఆనందంగా ఉంది. 'ట్రస్ట్ ఈజ్ ఎవ్రీథింగ్' అనే సూత్రం పట్ల వారు చూపుతున్న అచంచలమైన అంకితభావం నిజంగా పరిశ్రమలో వారిని విభిన్నంగా నిలుపుతుంది. నమ్మకం, పారదర్శకత కస్టమర్ సంతప్తి కి ప్రతీకగా ఈ బ్రాండ్ నిలుస్తుంది.. దాని ప్రయాణంలో భాగం కావడం విశేషం. ఈ ప్రాంతంలోని అభిమానులు బ్రాండ్ కళ్యాణ్ జ్యువెలర్స్ పట్ల తమ ప్రేమను చూపుతారని, మద్దతును అందిస్తారని నేను విశ్వసిస్తున్నాను" అని అన్నారు.



కల్యాణ్ జ్యువెలర్స్ ప్రారంభిస్తున్న నాగార్జున

కళ్యాణ్ జ్యువెలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ కళ్యాణరామన్ మాట్లాడుతూ, "ఒక కంపెనీగా, మేము భారీ మైలురాళ్లను సాధించాం.. కస్టమర్ షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి సమగ్ర పర్యావరణ వ్యవస్థను రూపొందించే దిశగా పెద్ద పురోగతిని సాధించాం. మేము మా వద్ధి ప్రయాణం యొక్క ఈ తదుపరి దశను ప్రారంభించినప్పుడు, మా కొత్త షోరూమ్‌ను చిత్తూరు లో ప్రారంభించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ఈ ప్రారంభంతో, మేము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మా కార్యకలాపాలను నిలకడగా విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని అన్నారు కల్యాణ్ జ్యువెలర్స్ షోరూం ప్రారంభోత్సవం పురస్కరించుకుని కనీసం లక్ష రూపాయల విలువైన ఆభరణాలు కొన్న వారికి సగం కొనుగోలు విలువపై జీరో శాతం మేకింగ్ ఛార్జీలు అందిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఆఫర్ పరిమిత కాలానికే పరిమితమవుతుందని తెలిపారు.

మానవత్వం చాటిన వాలంటీరు



ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలంలోని ఒక్కసపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని రామసముద్రలో వృద్ధురాలు సరసమ్మ అనారోగ్య కారణంగా బెంగళూరు ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నట్టు వారి కుటుంబ సభ్యుల ద్వారా వాలంటీర్ గంగాధర్ సమాచారం తెలుసుకుని మానవతా దృక్పథంతో సొంత ఖర్చులతో అక్కడికి చేరుకొని సరసమ్మ ను ప్రభుత్వ పింఛన్ అందించారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ కృష్ణారెడ్డి వాలంటీరు గణేంద్రను అభినందించారు.

స్టాంపు ధరలు తగ్గించాలని లాయర్ల నిరసన

ప్రజాశక్తి -నగరి : న్యాయ సంబంధిత పిటిషన్లు, క్రిమినల్ మిస్లేనియస్ పిటిషన్లకు అంటించే స్టాంపు ధరలను తగ్గించాలని కోరుతూ జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టు నగరి బార్ అసోసియేషన్ సంబంధిత లాయర్లు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. పెంచిన స్టాంపులను శుక్రవారం నుంచే అమలులోకి తెచ్చారని అయితే ఆ స్టాంపులు అందుబాటులో లేదన్నారు. పెంచిన స్టాంపు ధరలను తగ్గించి ఆ స్టాంపులు అందుబాటులోకి తేవాలని కోరారు. ఇందుకు ఈ నెల 16వ తేదీ వరకు విధులను బహిష్కరిస్తున్నామన్నారు. ఈ నిరసన లో లాయర్లు మహదేవన్, జగదీశన్, మురళీధర్, త్యాగరాజు, వేలాయుధం, చిరంజీవులు, మురళీకృష్ణ, బాబు పాల్గొన్నారు.

ఆరోగ్యవంత సమాజ నిర్మాణానికే జగనన్న సురక్ష

ప్రజాశక్తి-పెద్దపంజాణి: జగనన్న సురక్ష ద్వారా ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ ఏర్పడుతుందని ఎంపీపీ రెడ్డప్ప అన్నారు. శుక్రవారం మండలంలోని బట్టందొడ్డి గ్రామ సచివాలయ కేంద్రంలో జగనన్న సురక్షను స్థానిక సర్పంచ్ కె.ఎస్.అర్జున్ పుట్టిరావ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కింద చేపట్టే వైద్య సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాల్లోనే సురక్ష క్యాంపులు నిర్వహించి ఏడు రకాల వైద్య పరీక్షలను నిర్వహిస్తారన్నారు.మాజీ సింగిల్ విండో చైర్మన్ శంకరప్ప మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ సురక్ష కార్యక్రమంలో 288 మంది కి వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందించినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాగా రెడ్డి, స్థానిక ఎంపీటీసీ గురునాథ్, జిల్లా వైసిపి నాయకులు పవన్ కుమార్, వైద్య ఆరోగ్య సిబ్బంది సచివాలయ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతం చేయాలి: ఎంపీడీవో

ప్రజాశక్తి -సోమల: మండలంలో జగనన్న లేఔట్లలో నిర్మిస్తున్న గృహ నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతంగా నిర్మించి పూర్తి అయ్యేలా చూడాలని ఎంపీడీవో నాగరాజు కోరారు. శుక్రవారం ఆవులపల్లి పంచాయతీ కొత్తూరు గ్రామంలో గృహ నిర్మాణాలను లబ్ధిదారులతో కలిసి పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. సకాలంలో బిల్లులు పడుతున్నాయా? ఎందువల్ల నిర్మాణాలు ఆలస్యమై తున్నాయి? అని లబ్ధిదారులను అడిగి తెలుసుకుని క్షేత్రస్థాయి సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు.

లోకేష్‌ను కలిసిన గంధమనేని జయశంకర్ నాయుడు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ఎస్ఆర్ పురం మండలంలోని టిడిపి మండల అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు, మండల నాయకులతో కలిసిరాజమండ్రి లోని నారా లోకేశ్ ను కలిశారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు దారుణమని గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమం లో చేస్తున్నామని నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. వీరి వెంట గంధం నేని వాసు నాయుడు, బ్రహ్మానాయుడు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు హైదర్ పాల్గొన్నారు.



అమరావతి రాజధాని తరలించేందుకే అక్రమ అరెస్టు: టిడిపి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: అమరావతి రాజధానిని తరలించేందుకే అక్రమ అరెస్టులు కొనసాగుతున్నాయని టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయం ఆవరణంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులను అక్రమ అరెస్టులతో ఆపలేరని .అరెస్టుల పర్వం నడిచే గుద్ధి ప్రజల్లో మా సంఖ్యాబలం పెరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోక ప్రకాష్ నాయుడు, ఉప సర్పంచ్ లోకనాథం నాయుడు, వాణిజ్య విభాగం అధ్యక్షులు వంశీ చౌదరి, నాయకులు గిరిబాబు, రాధా కృష్ణం నాయుడు , ఆరి బాష, సుదర్శనం నాయుడు తుంబకుప్పం టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: రానున్న శాసనసభ ఎన్నికల్లో టిడిపి విజయం సాధించి మరో పర్యాయం రాష్ట్ర ముఖ్యమంత్రికావడం ఖాయమని గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ థామస్ అన్నారు. శుక్రవారం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 26వ రోజు రిలే నిరాహార దీక్ష శిబిరం కొనసాగింది. ఈ సందర్భంగా టిడిపి నేతలు ఒంటి కాలుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభావశీలుల కమిటీ మెంబర్ భీమినేని చిట్టి బాబు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు స్వామి దాస్, పెనుమూరు మాజీ ఎంపీపీ హరిబాబు నాయుడు, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం, జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ, కిషన్ చంద్, మహిళా నేత గాయత్రి, ప్రభాకర్ నాయుడు, మోహన్ నాయుడు, శివ ప్రసాద్, వెంకటేష్, షణ్ముగం, సందాని, ప్రకాష్, చంగల్ రాయ యాదవ్, రుద్రయ్య నాయుడు, గోపి భారీ ఎత్తున టిడిపి నేతలు పాల్గొన్నారు.

టిడిపి నాయకులకు బెయిల్

ప్రజాశక్తి-అమరావతి : చంద్రబాబు పర్యటన సందర్భంగా అన్నమయ్య జిల్లా, అంగళ్లు, భీమగానిపల్లె క్రాస్ రోడ్లో చోటుచేసుకున్న ఘటనలో ముదివేడు, పుంగనూరు పట్టణ పోలీసులు నమోదుచేసిన కేసుల్లో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలకు హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమేష్, షాజాన్ బాషా, రాజంపేట టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి గంటా నరహరి, తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు, ఇతర టిడిపి నాయకులకు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. వేర్వేరుగా రూ.10 వేల బాండ్ ఒక్కొక్కరూ రెండు షూరిటీలు సమర్పించాలంది. రెండు వారాల్లో పీలేరు పోలీస్ స్టేషన్లో లొంగిపోవాలని పిటిషనర్లను ఆదేశించింది. ఆ వెంటనే వారిని విడుదల చేయాలని పోలీసులను ఆదేశించింది. రెండు వారాలపాటు వారంలో ఒకరోజు పీలేరు పోలీస్ స్టేషన్లో హాజరు కావాలని న్యాయమూర్తి జస్టిస్ కె సురేష్ రెడ్డి శుక్రవారం ఆదేశాలిచ్చారు. చిత్తూరు జిల్లా, పుంగనూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి (చల్లాబాబు)పై దాఖలైన మూడు వేర్వేరు కేసుల్లో హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ.45 వేల బాండ్లతో రెండు పూచికత్తులు సమర్పించాలని స్పష్టం చేసింది. పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని పిటిషనరును హైకోర్టు ఆదేశించింది. చంద్రబాబు సాగునీటి ప్రాజెక్టుల సందర్శన నేపథ్యంలో చోటుచేసుకున్న ఘటనలో పలువురు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పుంగనూరు పట్టణ పోలీసులు నమోదు చేసిన కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ రామచంద్రారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.

పత్తిపాటి పుల్లారావు సహా 68 మందికి ఊరట

మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావుతోపాటు మరో 67 మంది టిడిపి కార్యకర్తలకు హైకోర్టులో ఊరట లభించింది. వారికి సిఆర్‌పిసి సెక్షన్ 41(ఏ) నోటీసులు జారీ చేయాలని చిలకలూరిపేట పోలీసులను ఆదేశించింది. పిటిషనర్ల విషయంలో అరెస్టు, ఇతర తొందరపాటు చర్యలు తీసుకోవద్దని జస్టిస్ కె శ్రీనివాస్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. స్కిల్ కేసులో చంద్రబాబును అరెస్టు చేసి నంద్యాల నుంచి విజయవాడకు తరలిస్తుండగా కాన్వాయ్‌ను జాతీయ రహదారిపై టిడిపి కార్యకర్తలు అడ్డుకున్నారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించారంటూ వారిపై నమోదైన కేసుల్లో హైకోర్టులో ఊరట లభించింది.

జగనన్న సురక్ష క్యాంపులు పకడ్బందీగా నిర్వహించాలి: జెసి

ప్రజాశక్తి -యాదమరి: ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని, అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్షను ప్రారంభించారని జిల్లా జెసి పి. శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం యాదమరి మండలం కోనాపల్లి సచివాలయంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను జెసి పరిశీలించారు. వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి ప్రజలకు అందిస్తున్న వైద్య సదుపాయాలు, వైద్య పరీక్షలు పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ క్యాంప్ నిర్వహించే ప్రదేశం, తేదీ, సమయం వివరాలను ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, క్యాంప్ నిర్వహణలో వైద్యులు, సంబంధిత సిబ్బంది సమయపాలన పాటించాలని తెలిపారు. వాలంటీర్ లు, ఏఎన్ఎం లు ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే నిర్వహించి వైద్య పరీక్షల కోసం అవసరమైన వారికి టోకన్లు అందించాలని, టోకెన్ లు పొందిన వారిని వైద్య శిబిరాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందిస్తోందని, ప్రజలు ఈ క్యాంప్ లను సద్వినియోయం చేసుకోవాలని కోరారు. వైద్య శిబిరం ఏర్పాటులో భాగంగా ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ ను జే సి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జే సి వెంట డి ఎల్ డి ఓ రవి కుమార్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్షను పరిశీలిస్తున్న జెసి పి. శ్రీనివాసులు

బస్ షెల్టర్ ప్రారంభం

- రూ.2.50 లక్షల ఎంపీ నిధులతో నిర్మాణం
-ప్రారంభించిన మంత్రి ఆర్కే రోజా

ప్రజాశక్తి-నగరి : బస్సురాక కోసం ఎదురుచూస్తూ ఎండపట్టున నిలవాల్సిన అవసరం ఇక లేదు. నిశ్చింతగా హాయిగా బస్‌షెల్టర్‌లో కూర్చొని బస్సు రాగానే ఎక్కి వెళ్లవచ్చు అంటూ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. మండలంలోని బుగ్గ అగ్రహారం గ్రామం ఆదిఆంధ్రవాడ వద్ద నగరి నాగలాపురం రోడ్డును ఆనుకొని రూ.2.50 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన నూతన బస్ షెల్టర్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన అవసరాలను, సదుపాయాలను కల్పించడాన్ని బాధ్యతగా బావిస్తూ వారికి అన్నివిధాలుగాను సహకారం అందిస్తున్నానన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన బస్‌షెల్టర్ బుగ్గఅగ్రహారం ఆదిఆంధ్రవాడ, అర్జునప్పనాయుడు కండ్రిగలోని వంద కుటుంబాల వారికి ఉపయోగపడటంతో పాటు రోడ్డుపట్టున వెళ్లేవారు వర్షం వచ్చే సమయాల్లో తలదాచుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఈ స్థానికంగా ఉన్న మాతమ్మ ఆలయంలో ఆమె పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీలామాధవి, నగరి ఎంపీపీ భార్గవీ, వైస్‌ఎంపీపీలు కన్నియప్ప, డిల్లి, పీఏసీఎస్ చైర్మన్ తిరుమలరెడ్డి, ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ హరి, సర్పంచ్‌లు రవికుమార్, చంద్రకళ, ఎంపీటీసీ జ్యోతి, స్థానిక నాయకులు కుమారస్వామి, సత్య, వెంకటరెడ్డి, దాము నాయుడు, అరుణాచలం, నిర్మల, వెంకటేశ్, మోహన్, వెంకటయ్య పాల్గొన్నారు.



బస్టాండును ప్రారంభిస్తున్న మంత్రి రోజా

జగనన్న ఆరోగ్య సురక్ష పై అవగాహన కల్పించాలి: జడ్పీ సీఈఓ

ప్రజాశక్తి -యాదమరి: జగనన్న ఆరోగ్య సురక్ష పై అవగాహన కల్పించాలి జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని కోణాపల్లి గ్రామ సచివాలయంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని జెడ్పి సీఈవో శుక్రవారం తనిఖీ చేశారు. అధికారులు, వైద్య సిబ్బంది జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులపై విసృత ప్రచారం కల్పించి చిన్నపాటి జ్వరం, ఇతరత్రా వున్నా వైద్యసేవలు సకాలంలో అందించాలని జడ్పీ సీఈఓఅధికారులకు సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో ఏర్పాటు చేసిన కౌంటర్లు కేస్ షీట్,డాక్టర్ అలాట్ మెంట్ , మందుల పంపిణీ , ఆరోగ్యశ్రీ రెఫరల్ కౌంటర్ , ఐసి డి ఎస్ పౌష్టికాహార స్టాల్స్ తనిఖీ నిర్వహించి వైద్య సేవల కు హాజరయిన ప్రజలతో మాట్లాడారు. అనంతరం వైద్యులతో మట్లాడి లక్ష్యం మేరకు ప్రజలకు ఆర్థిక భారం లేకుండా మంచి వైద్య చికిత్సలు అందించి అవసరమైన మందులను ప్రజలకు అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభావతి, యాది, వైద్య అధికారి అనిల్ కుమార్ నాయక్, సిహెచ్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో శివరాజ్, తహశీల్దారు హనుమంతు, డిడిఓ రవికుమార్, వైద్య సిబ్బంది, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



నాడు నేడు పనుల రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి -సోమల: మండలంలోని పాఠశాలల్లో ఫేస్ టు కింద మంజూరైన నాడు నేడు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ రికార్డులను సక్రమంగా నిర్వర్తించాలని పుంగనూరు నియోజకవర్గ నాడు నేడు పర్యవేక్షణ ప్రత్యేక అధికారి అజయ్ కుమార్ రెడ్డి కోరారు. మండలంలోని చిన్న సోమల ప్రాథమిక పాఠశాలలో నాడు నేడు అభివృద్ధి పనులలో అవకతవకలు జరిగాయన్న ఫిర్యాదుల మేరకు శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి ప్రధానోపాధ్యాయుడిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాడు నేడు పనులలో నిర్లక్ష్యం తగదని నాణ్యత పాటించాలని చేపట్టిన పనులకు ఖర్చు చేసిన లెక్కలకు సరిపోయే విధంగా విధంగా చూడా లని తేడాలు వస్తే చర్యలు తప్పవని తీవ్ర స్థాయిలో హెచ్చ రించారు. అనంతరం ఇరికిపెంట పంచాయతీ వడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించి సిబ్బందికి సూచనలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 శివ రత్నమ్మ, సి అర్ పి అరుణ, ఇంజినీరింగ్ అసిస్టెంట్ మణికంఠ పాల్గొన్నారు.



నాడునేడు పనులు పరిశీలిస్తున్న అధికారులు

డప్పు కళాకారులకు పింఛన్లు మంజూరు

ప్రజాశక్తి -పుంగనూరు: పుంగనూరు నియోజకవర్గంలో ఉన్న డప్పు కళాకారులకు నూతనంగా పింఛన్లు మంజూరు చేయడంతో సీఎం జగన్మోహన్ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యుడు మిథున్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. స్థానిక ఇందిరా సర్కిల్లో అంబేద్కర్ చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆ సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు చిన్న రాయలు, ఎం. రాజు లు మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా డప్పు కళాకారులకు ఎక్కువ శాతం కొత్త పింఛన్లు మంజూరు చేశారని తెలిపారు. నియోజకవర్గంలో 230 మంది డప్పు కళాకారులకు ప్రతినెల 3 వేలు రూపాయలు పింఛన్ ఇస్తారని చెప్పారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తమ సొంత నిధులతో డప్పు కళాకారులకు బళ్లారి డ్రమ్స్, గజ్జులు, పలకలు తీసి ఇచ్చారని చెప్పారు. ఎస్సీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోం దన్నారు. అందులో భాగంగానే 200 యూనిట్లు ఉచిత కరెంటు, దళితుల అభివృద్ధికి మంత్రి, ఎంపీ మిథున్ రెడ్డి తమ సొంత నిధులతో ఎన్నో దేవాలయాల అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చించడం జరుగుతున్నది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు పెంచుపల్లి చంద్ర మాకుల పల్లి, డప్పు కళాకారుల బృందం , దళిత నాయకులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు ప్రభుత్వాలు రక్షణ కల్పించాలి

వడ్డెర సంఘం ఆధ్వర్యంలో భవ్యశ్రీకి కొవ్వొత్తులతో నివాళి

ప్రజాశక్తి -సోమల: చిత్తూరు జిల్లా పెనుమూరు మండలానికి చెందిన భవ్య శ్రీ మృతికి కారకులైన వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని, పోలీసులను పక్కనపెట్టి సిబిసిఐడీకి కేసును అప్పగించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన సోమల బస్టాండ్ కూడలిలో వడ్డెర కుల సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ఘన నివాళి అందజేశారు. ఈ సందర్భంగా ఇరికిపెంట ఎంపీటీసీ హరినాథ్ మాట్లాడుతూ వడ్డెర కులానికి చెందిన భవ్య శ్రీ అనుమానాస్పద మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోజులు గడుస్తున్న ఇంతవరకు భవ్య శ్రీ మృతి కేసులో దోషులను ఎవరినీ పోలీసులు గుర్తించకపోవడం అరెస్టు చేయకపోవడం దారుణమని ఈ కేసును సి బి సి ఐ డి కి అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఆడబిడ్డలకు రక్షణ కల్పించాలని అన్నారు. నెల్లిమంద కు చెందిన బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటరమణ మాట్లాడుతూ భవ్య శ్రీని చిత్రహింసలు చేసి హత్య చేయడం తలచుకుంటేనే బాధ కలుగుతోందని భవ్య శ్రీ మృతికి కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. భవ్య శ్రీ కుటుంబానికి ప్రభుత్వం నుండి పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కళాశాల విద్యార్థులు, మండలంలోని వడ్డెర కుల సంఘ నాయకులు బత్తల మనోహర, దొరబాబు, చిన్న రెడ్డప్ప, సురేంద్ర ,రమణన్న, సుందర్ రాజు, వడ్డెరలు బస్టాండులో భవ్యశ్రీ కి న్యాయం జరగాలి అంటూ నినాదాలు చేసి కొవ్వొత్తులతో ఆమెకు అంజలి ఘటించారు.

ఉపాధి పనులు 150 రోజులు కల్పించండి..

జిల్లా ఉపాధి అధికారికి కూలీల వినతి

ప్రజాశక్తి -చిత్తూరు: యాదమరి మండలంలో ఉపాధి కింద చేపడుతున్న ఉపాధి పనులను జిల్లా ఉపాధి హామీ పథక సంచాలకులు గంగాభవాని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిధిలోని జంగాలపల్లి, పెరియం బాడీ గ్రామపంచాయతీలో ఫీడర్ ఛానల్ పనులను పరిశీలించారు. వర్షాకాలం సందర్భంగా వాగులు, వంకలు, పూడికతీత పనులు మండలంలో అధిక సంఖ్యలో జరుగుతున్నాయి. ఉపాధి కూలీలతో పిడి గంగాభవాని మాట్లాడుతూ పనులు సకాలంలో కల్పిస్తున్నారా... మీకు కూలి గిట్టుబాటు అవుతుందా..?అని ఉపాధి కూలీలను ప్రశ్నించారు.. కూలీల సంఖ్య మరింత పెరగాలని చెప్పడంతో ఉపాధి కూలీలు కల్పించుకుని మాతో పాటు రోజు కూలీలకు వచ్చే వారికి వంద రోజులు పూర్తి అయినందువల్ల రాలేదని.. మాక్కూడా ఒక వారంపాటే ఉందని.. కూలి పని దినాలను 100 రోజుల నుంచి 150 రోజులకు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కూలీలు జిల్లా పిడి కోరారు . కూలీ సాగుతున్న 260 నుండి 272 రూపాయల వరకు గిట్టుబాటు అవుతుందని తెలిపారు. వర్షాకాలం సందర్భంగా చెరువుల్లో నీరు చేరుతుండడంతో కూలీలకు ప్రత్యామ్నాయంగా ఉపాధి పనులు కల్పించేందుకు ప్రత్యామ్నాయర్ పాటలు చేయాలని టెక్నికల్ అసిస్టెంట్, ఏపీవో బాలను ఆదేశించారు. పనులు చేసే చోట మస్టర్ రోల్ వెరిఫికేషన్ విధిగా తనిఖీ చేయాలన్నారు. వ్యవసాయ పొలం ఉన్న రైతులకు, రైతు కూలీలకు వారి పొలంలోని వారికి కావాల్సిన పొలం చుట్టూ కందకాలు , మామిడి చెట్ల చుట్టూ కందకాలు, వారికి పొలంలో వారికి అవసరమైన పనులను గుర్తించి పనులు కల్పించాలన్నారు . మండల పరిధిలో పెండింగ్ లో ఉన్న ఆర్టికల్చర్ ప్లాంటేషన్ పనులను పూర్తి చేయాలన్నారు. ఉపాధి కూలీలు చేసిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి శుక్రవారం గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి ఉపాధి పనులపై అవగాహన కల్పించి పనులు ఎక్కువ సంఖ్య హాజరయ్యేలా చూడాలన్నారు. పిడి గారితో ఏపీవో బాల టెక్నికల్ అసిస్టెంట్లు మధు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం

- డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ప్రజాశక్తి కార్వేటినగరం : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణ స్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీరాజు పేట పంచాయతీ వెంకటాద్రిపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలు ఎదుగుదలకు కృషి చేశారని పేర్కొన్నారు. రాష్ట్రాల కన్నా రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉందని తెలిపారు. ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటి పైన నుంచి వెళ్లే విద్యుత్ లైన్లను తొలగించాలని అధికారులను ఆదేశించారు. జగనన్న ధైర్యంగా కొలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇంటి పట్టాలు లేని వారికి ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇల్ల నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు. కార్డుదారులకు చౌక దుకాణం ద్వారా బియ్యం సరఫరా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మా గ్రామంలో సిమెంటు రోడ్డు చేపట్టామన్నారు. చిన్నారులు చక్కగా చదివించాలనే ఉద్దేశంతో సీఎం జగన్మోహన్ రెడ్డి నాడు నేడు కింద పాఠశాలను బలోపేతం చేశారని గుర్తు చేశారు. మంత్రి వెంట ఆయన కుమార్తె కృపా లక్ష్మి, ఎంపీపీ లతబాలాజీ, మండల కన్వీనర్ శేఖర్ రాజు,మండల మాజీ కన్వీనర్ ధనంజయ వర్మ, మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణ యాదవ్, నాయకులు వెంకటరత్నం పాల్గొన్నారు.



పేదలకు వరం జగనన్న సురక్ష :ఎంపిపి

ప్రజాశక్తి - కార్వేటినగరం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలందరూ ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతోనే జగనన్న సురక్ష పథకం ప్రవేశపెట్టారని ఎంపీపీ లతబాలాజీ, డిప్యూటీ సీఎం నారాయణ స్వామి కుమార్తె కృపా లక్ష్మి అన్నారు.శుక్రవారం డిఎం పురం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ తులసి కృష్ణ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కృపాలక్ష్మి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సూరక్ష పథకం తో 105 రకాల జబ్బులకు మందులు ఉచితంగానే పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. అనారోగ్యంగా ఉన్న వాళ్ల జాబితాను నమోదు చేసి కే షిట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కనపడని వారికి కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. పేదల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జిల్లా క్షయ వ్యాధి అధికారి డాక్టర్ రవి రాజు పరీక్షించి సంతృప్తి నిమిత్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ గోపీనాథ్, డాక్టర్ హేమశ్రీ, డాక్టర్ పాండియన్, మండల కన్వీనర్ శేఖర్ రాజు, ఎంపీడీవో మోహన్ మురళి, డిటి లక్ష్మిపతి మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణ యాదవ్, ఎంపీటీసీ తను శేఖర్ యాదవ్ వెంకటరత్నం కార్యదర్శి గోపి, బిల్ కలెక్టర్ హరికృష్ణ,వైద్య సిబ్బందిపాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు సోమల విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి -సోమల: తిరుపతి నెహ్రూ మున్సిపల్ పాఠశాల నందు శుక్రవారం నిర్వహించిన అండర్ 19 త్రోబాల్ పోటీలలో మండల కేంద్రమైన సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బి అజయ్ కుమార్ అత్యంత ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలలో పాల్గొనేందుకు ఎంపికైనట్టు పాఠశాల పీడీ కరుణానిధి తెలిపారు. కాగా ఈ రాష్ట్రస్థాయి పోటీలు కర్నూలు జిల్లాలో త్వరలో ప్రకటించబోయే తేదీలలో నిర్వహించనున్నారని అప్పుడు విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన నున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థి త్రోబాల్ పోటీలకు ఎంపిక కావడంతో పాఠశాలలోని ఉపాధ్యాయ బృందం అజయ్ కుమార్ ను అభినందించారు.

జిల్లా టి20 క్రికెట్ జట్టు ఎంపిక

ప్రజాశక్తి -పుంగనూరు: జిల్లా టి 20 క్రికెట్ జట్టు పుంగనూరు మండలంలో ఎంపికి చేయనున్నట్లు క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె అద్వైత్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఏతూరు క్రీడ మైదానం లో జట్లు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ఎంపిక ప్రక్రియ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 19 మరియు సీనియర్స్ విభాగంలో జరుగుతుందన్నారు. క్రీడాకారులకు అవసరమైన సమాచారం కోసం9701515415,8179926549 ఈ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు. ఎంపికకు వచ్చే క్రీడాకారులు వారి వెంట జనన ధ్రువీకరణ పత్రాలతో పాటు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలన్నారు.

ఆరోగ్యకర సమాజమే ప్రభుత్వ లక్ష్యం: ఎంపీపీ

ప్రజాశక్తి- బంగారుపాళ్యం : ఆరోగ్యకర సమాజమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ అమరావతి అన్నారు శుక్రవారం మండలం లోని కాటప్ప గారి పల్లి సచివాలయ పరిధిలోని గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రాథమిక వైద్యులు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అమరావతి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభించారని ఈ వైద్య శిబిరంలో పలు వ్యాధులకు పరీక్షలు చేసి తగిన వైద్యం అందించేందుకు ప్రత్యేక వైద్య నిపుణలను ఏర్పాటు చేశారని గ్రామీణ ప్రాంత వాసులకు ఇది ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమమని సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ పరీక్షించుకుని వ్యాధి నయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలాజీ డాక్టర్లు వాసుదేవ సందీప్ విజయ్ కుమారి అంగన్వాడి సూపర్వైజర్ జయశ్రీ పలువురు సచివాలయ, వైద్య, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-రొంపిచెర్ల: రొంపిచెర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఇబ్రహీం ఖాన్ అధ్యక్షతన గ్రామ వాలంటీర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సర్పంచ్ ఇబ్రహీం ఖాన్ మాట్లాడుతూ జగన్ అన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సోమవారం రోజున జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తారన్నారు. గ్రామ సచివాలయాల సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, సంఘమిత్ర లు సమిష్టి కృషి చేసి గ్రామ పంచాయతీ లో గల ప్రతి కుటుంబ వద్దకు వెళ్లి వారందరికీ జగన్ ఆరోగ్య సురక్ష గురించి, ప్రభుత్వం అందజేసే వైద్య సేవలు గురించి గ్రామ ప్రజలందరికీ వివరించి జగన్ అన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి తీసుకుని వచ్చి ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు అందే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవో నాగరాజ, పంచాయతీ కార్యదర్శి రవిచంద్రబాబు, వీఆర్వో వెంకటరమణ, వైఎస్ఆర్సిపి నాయకులు కరీముల్లా, గ్రామ సచివాలయాల సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, సంఘమిత్ర లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్లో కొత్త ఒరవడికి నాంది

ప్రజాశక్తి -పుంగనూరు: అంగన్‌వాడీ సెంటర్లో బాలింతలకు అక్కడి సెంటర్ తరపున ఆహ్వానం పలుకు కొత్త వరవడికి నాంది పలికిందని అవార్డు కౌన్సిలర్ పూల త్యాగరాజు అన్నారు.25 వ వార్డ్ పరిధిలోని కోనేటి పాలెం అంగన్వాడి సెంటర్లో శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి అదేశాలు మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.కొత్తగా నమోదు అయిన గర్భవతులకు, బాలింతలకు అంగన్వాడీ సెంటర్ తరపున ఆహ్వానం పలుకుతూ,కొత్త ఒరవడికి నాంది పలుకుతూ చిన్న పిల్లలకు అన్న ప్రాసన చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది సునంద , ఉమేన్ పోలీస్ పూజిత వార్డు ప్రజలు లబ్దిదారులు పాల్గొన్నారు.

ఎస్ఐ మోహన్ కుమార్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల ఎస్ఐగా మోహన్ కుమార్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలనే ఇక్కడ ఎస్.ఐ.గా ఉన్న వెంకట నరసింహులు సోమల పోలీస్టేషన్ కు బదిలీ అయ్యారు.ఆస్థానంలో పుంగనూరు ఎస్.ఐ.గా ఉన్న మోహన్ కుమార్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ మండల ప్రజల సహకారంతో శాంతిభద్రలు సజావుగా ఉండేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

200 రోజులకు గడపగడపకి మన ప్రభుత్వం

ప్రజాశక్తి: ఐరాల: 97 సచివాలయాలు, 200 రోజులు , 83,274 గడపలు ప్రతి గడపను సందర్శించి రాత్రనకా పగలనకా ఒక్క గడపను కూడా వదలకుండా ప్రతి గడపను సందర్శిస్తూ కష్టాలను తెలుసుకొని తిరిగి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కుల మతాలకు, పార్టీలకతీతంగా ప్రతి గడపలోని సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సంబంధిత అధికారులకు చెప్పి పరిష్కరిస్తూ ప్రజల కష్టాలను శాంతి స్వభావంతో పరిష్కరిస్తూ 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పూతలపట్టు నియోజకవర్గ నాయకులతో పూతల పట్టు శాసనసభ్యులు ఎం ఎస్ బాబు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంల నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నలుగురు కోడిపందెం రాయుళ్లు అరెస్ట్

ప్రజాశక్తి-పులిచెర్ల: మండలం నన్నూరి వారి పల్లి పంచాయతీ గొల్లపల్లి సమీపంలో శుక్రవారం కోడి పందేలు ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి నాలుగు కోళ్లు, రూ: 1660 నగదు స్వాధీనం చేసుకున్నట్లు కల్లూరు ఎస్సై రవి ప్రకాష్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు.. పోలీసులకు ముందుగా అందిన సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో కలిసి గొల్లపల్లి సమీపంలోని కోడి పందెం స్థావరం వద్దకు చేరుకున్నారు. కోడిపందెం ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా మరో నలుగురు పరారయ్యారు. వారి వద్ద నుంచి నాలుగు కోళ్లు, రూ: 1660 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో పోలీసులు విశ్వనాథం, రషీద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

21న స్పెషల్ లోక్ అదాలత్

ప్రజాశక్తి -పలమనేరు: ఈనెల 21వ తేదీన స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జి శ్రీనివాసరావు తెలిపారు.స్థానిక సబ్ కోర్ట్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో జడ్జి మాట్లాడుతూ అక్టోబర్ నెల 21వ తేదీన శనివారం సీనియర్ సివిల్ కోర్ట్ ఆవరణలో స్పెషల్ లోక్ అదాలత్ ను నిర్వహించనున్నామని ఇందులో రెవెన్యూ, మోటార్ వెహికల్ లకు సంబంధించిన కేసులు ఉన్న కక్షిదారులు పాల్గొని రాజి మార్గంలో కేసులను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.



జానకి మృదేహానికి నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు

జానకి మృతదేహానికి నివాళి

ప్రజాశక్తి -గంగవరం: మండలం లోని కలగటూరు గ్రామానికి చెందిన ఆశావర్కర్ జానకి(39) గత కొద్ది రోజులగా అనారోగ్యం తో బాధ పడుతూ శుక్రవారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న గంగవరం మండల సీఐటియు యూనియన్ ఆశా వర్కర్స్ తో కలిసి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులరాజు ఆమె భౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలికి ఓ కుమారుడు, ఓ కుమార్తె వున్నారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఓబులరాజు కోరారు.

మండలంలోని కలగటూరు గ్రామ సచివాలయంలో పనిచేయుచున్న ఆశ వర్కర్ జానకి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉండి శుక్రవారం మృతిచెందడంతో నియోజక వర్గం సిఐటి యు నాయకులు గిరిధర్ గుప్తా, మండల ఆశ వర్కర్ల అధ్యక్షురాలు సావిత్రమ్మ ,మంగమ్మ, బుజ్జి, శివమ్మ ,కృష్ణవేణి మొదలగువారు గ్రామానికి చేరుకొని నివాళులర్పించారు.

ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన: మంత్రి

ప్రజాశక్తి-నగరి : ప్రస్తుతం ప్రభుత్వంలో పాలన గడపవద్దకే వచ్చిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు.మున్సిపల్ పరిధి కేవీపీఆర్ పేటలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. స్థానికులు గజమాలలు, దుశ్శాలువలతో హారతులు పట్టి ఆమెను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నేల మేఘం, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ, పార్టీ మున్సిపల్ కన్వీనర్ బిఆర్వి అయ్యప్పన్, కౌన్సిలర్లు గంగాధరం, మురుగ పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A.No.978 of 2022
O.S.No. 1082 of 2022

Between:
K.Vasudeva Naidu & another ...Petitioner/Plaintiff
And:
S.Chengamma & Others ...Respondents/Defendants

NOTICE TO THE RESPONDENT NO.4.

To:
R4
1) S.Sreenivasulu Naidu,
S/o Late Narasimhulu Naidu,
aged about 43 years,
Bandivandlavuru Village,
Madhavaram Post,
Yadamari Mandal and Chittoor District

Sir, Please take notice that above named petitioner filed the above I.A against the respondens for grant of an ad-interim injunction over the petition schedule property and the I.A. is posted for your appearance before the Hon'ble court on **20.11.2023.** Please be present on the said date before the Hon'ble court at about **10-30 A.M** either in person or through an advocate and to raise objections if any, failing which the matter will be decided exparte in your absence.

Sd/-K.SATHYA MOORTHY
Advocate,Chittoor
Place : Chittoor, Date: 06-10-2023

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No. 1082 of 2022

Between:
K.Vasudeva Naidu & another ...Plaintiff
And:
S.Chengamma & Others ...Defendants

SUMMONS TO THE DEFENDAN NO.4

To:
D4
1) S.Sreenivasulu Naidu,
S/o Late Narasimhulu Naidu,
aged about 43 years,
Bandivandlavuru Village,
Madhavaram Post,
Yadamari Mandal and Chittoor District

Sir, Please take notice that above named Plaintiff filed the above suit against you and others for declaration and for other reliefs and the above suit is posted your appearance before the Hon'ble court on **20.11.2023.** Please be present on the said date before the Hon'ble court at about **10-30 A.M** either in person or through an advocate and to raise objections if any, failing which the matter will be decided exparte in your absence.

Sd/-K.SATHYA MOORTHY
Advocate,Chittoor
Place : Chittoor, Date: 06-10-2023